క్లుప్తంగా

స్కూళ్లకు సమీపంలో మద్యం, పొగాకు విక్రయాలు నిషేధం

ఎస్.రాయవరం: పాఠశాలకు సమీపంలో మద్యం, పొగాకు ఉత్పత్తుల విక్రయాలు నిషేధం విధించినట్టు ఎస్ఐ విభీషణరావు తెలిపారు. ఎస్.రాయవరంలో పాఠశాలకు సమీపంలో ఉన్న పలు దుకాణాలను మంగళవారం ఎస్ఐ తనిఖీ చేశారు. పొగాకు ఉత్పత్తులు గుర్తించి ఇకపై ఈ ప్రాంతంలో విక్రయించరాదని హెచ్చరించారు. మళ్లీ విక్రయించినట్టు తెలిస్తే చర్యలు తప్పవన్నారు.

శిథిల భవనాల పరిశీలన

ఎస్.రాయవరం: చినగుమ్ములూరు గ్రామం సమీపంలో శిథిలావస్థకు చేరుకున్న ఆర్అండ్‌బీ అతిథి గృహాలను మంగళవారం ఇన్‌చార్జ్ ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించారు. గ్రామంలో రెండు, మూడు భవనాలు ఉన్నాయని, అవి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని గుర్తించారు. వాటిని తొలగించి స్థలం ఎంత ఉన్నదీ సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయిస్తామని ఆయన తెలిపారు.

డెంగ్యూ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



జాతీయ డెంగ్యూ మాసోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న మునగపాక పీహెచ్‌సీ సిబ్బంది

మునగపాక: ప్రతి ఒక్కరూ డెంగ్యు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మునగపాక పీహెచ్‌సీ వైద్యాధికారి విమలగిరి కోరారు. జాతీయ డెంగ్యూ మాసోత్సవంలో భాగంగా మంగళవారం మునగపాకలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్వరాలతో బాధపడే వారిని గుర్తించి సకాలంలో వైద్య చికిత్సలు అందించాలన్నారు. మహిళల్లో రక్తహీనత లేకుండా అవసరమైన మందుల వినియోగంపై ఆశ కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, తాజా ఆహారం తీసుకోవాలని సూచించారు. సీహెచ్‌వో దేవ కాంత, ఆరోగ్య సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మునగపాక గ్రామాభివృద్ధికి సహకరించాలి

మునగపాక: మునగపాక గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ దిమ్మల అప్పారావు కోరారు. మునగపాక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. మునగపాక గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. వార్డు సభ్యుడు పెంటకోట సత్యనారాయణ, పెద్దలు దాడి శివ, బీలా లక్ష్మణరావు, సూరిశెట్టి అప్పలనాయుడు, కుంది సూర్యనారాయణ, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎస్.రాయవరం: మండలంలో ఎస్.రాయవరం సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని అనకాపల్లి ఈఈ రాజశేఖర్ తెలిపారు. ఎస్.రాయవరం ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్లలో చెట్టుకొమ్మల తొలగింపు చేపట్టడం కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఈ మేరకు ఉప్పరాపల్లి, వెంకటాపురం, లింగరాజుపాలెం, జీవీపాలెం, సర్వసిద్ధి, కర్రివానిపాలెం, బసవపాడు, సైతారుపేట, వాకపాడు గ్రామాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లుల కోసం వినతి

మునగపాక: జగనన్న కాలనీల్లో ఏర్పాటు చేసిన గ్రావెల్‌కు రావాల్సిన పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ డుమా పీడీ పూర్ణిమాదేవికి మంగళవారం వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు ఫిర్యాదు చేశారు. పీజీఆర్‌సీ విజిట్‌లో భాగంగా ఆమె పాటిపల్లి, వాడ్రాపల్లి గ్రామాల్లో అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. మునగపాక జగనన్న కాలనీ స్థలం ఎత్తు చేయడంతో పాటు రహదారుల అభివృద్ధికి గ్రావెల్ వినియోగించామని, సుమారు రూ.21 లక్షల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయంటూ నూకరాజు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.ఉషారాణి, ఏపీవో శివ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలకు శిక్షణ

కోటవురట్ల: బూత్ స్థాయి అధికారులు విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఎన్నికల కమిషన్ డీటీ వీణా వాణి సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బూత్ స్థాయి అధికారులకు మంగళ వారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా పూర్తి సమాచారంతో అవగాహన కలిగి ఉండాలన్నారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు పరిశీలించి సవరించాల్సి ఉంటుందన్నారు. తహసీల్దారు తిరుమలబాబు మాట్లాడుతూ ఓటర్లలో అవగాహన పెంచేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా సంసిద్ధంగా ఉండాలని, కచ్చితమైన ఓటర్ల జాబితాను కలిగి ఉండాలన్నారు.



ఉపమాకలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి



పాయకరావుపేటలో వృద్ధ దంపతులను సన్మానిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, తదితరులు



కోటవురట్లలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, తదితరులు



కె.వెంకటాపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ రత్నం తదితరులు

కారణ జన్ముడు వైఎస్సార్



- మహానేతకు ఘన నివాళులు • వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలు



ఎస్.రాయవరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు

నక్కపల్లి: ప్రజల కోసమే పుట్టి, ప్రజల కోసమే జీవించి, ప్రజల కోసమే మరణించిన దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కారణ జన్ముడని వైఎస్సార్‌సీపీ పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. మహానేత వైఎస్సార్ 76వ జయంతి వేడుకలు మంగళవారం నక్కపల్లిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద ఉన్న మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి కార్యకర్తలకు, నాయకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు మణిరాజు, పాపారావు, సర్పంచ్‌లు తళ్ల భార్గవ్, పి.వెంకటేష్, సురేష్‌వర్మ, కొండలరావు, రత్నకుమారి, సాదిరెడ్డి శ్రీను, వెదుళ్ల రమణ, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, గొర్ల గోవిందు, నిట్ల గోవిందు, పార్టీ గ్రీవెన్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు సూరాకాసుల గోవిందు, సీనియర్ నాయకులు ముద్దా శ్రీను, వేగేశ్న చంటి, కె.హరిబాబు, ఎల్లేటి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.



కొరుప్రోలు గ్రామంలో..

ఉపమాకలో పేదలకు చీరల పంపిణీ

ఉపమాకలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుమారు 100 మంది పేదలకు చీరలు పంపిణీ చేసారు. సర్పంచ్ ముసలయ్య, వియ్యపు శ్రీను, కె.బుజ్జి, యలమంచిలి తాతబాబు, లొడగల చంద్రరావు, గొర్లె బాబూరావు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

పాయకరావుపేట: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతు బాంధవుడని జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు అన్నారు. పట్టణంలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిక్కాల రామారావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు కేక్ కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు పంచారు. **రైతు దినోత్సవం సందర్భంగా రైతులు, వృద్ధ దంపతులు పోసిన పెద్ద అప్పారావు చిన్నమ్మలను సన్మానించారు. రైతు దాడి తాతారావును కూడా సన్మానించారు.** పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి మహేష్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కె.కె.ఆర్.ఎస్.లత, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పాయకరావుపేట ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, సర్పంచ్‌లు పస్సీరు బాబ్జి, గెడ్డమూరి నీలవేణి శ్రీనివాస్, ఎంపీటీసీలు కొంతం నరేష్, పల్లేల లక్ష్మణ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డి.నానాజీ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు పక్కుర్తి లోవ, పార్టీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వై.అన్నవరం, నాయకులు దోమాడ సుందర్రావు, పాలపర్తి సతీష్, తూము రాజుబాబు, కొశిరెడ్డి నాగేశ్వరరావు, నెలపర్తి నాగరాజు, పల్లేల వెంకట్, కాకాడ కృష్ణ, కోనేటి పద్మారావు, అడపా శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

➡ మంగవరంలో సర్పంచ్ వంగలపూడి రామారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, కోనే పుత్రరావు.. వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. వెంకటనగరంలో వైఎస్సార్ విగ్రహానికి రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపల్లి శ్రీనివాసరావు అంజలి ఘటించారు. సత్యవరంలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ సకిలేటి రాము నివాళులర్పించారు. పెనుమత్స నాగేశ్వరరావు, సూరకాసుల అన్నవరం, **దేవవరపు నాగభూ**షణం, దేవవరపు **రమణారావు, సత్యవరం మాజీ** సర్పంచ్ టి.గంగారావు, **ఎంపీటీసీ టి.శేఖర్, తదిత**రులు పాల్గొన్నారు.

కోటవురట్ల: మహానేత వైఎస్సార్ జయంతిని మండలంలో **ఘనంగా నిర్వహించారు.** కోటవురట్లలో ఆర్టీసీ **బస్ కాంప్లెక్స్ ఆవరణలో** వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఆదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆర్ఎస్ రామచంద్రరాజు పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి రాజన్నను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.ఎస్.సత్యనారాయణరాజు, జిల్లా బీసీ సెల్ మాజీ చైర్మన్ పైల రమేష్, వైఎస్సార్ సీపీ నాయకుడు సిద్ధాబత్తుల సత్యనారాయణ, సర్పంచులు అనిల్‌కుమార్, కొరుప్రోలు శివకుమార్, అయ్యపురెడ్డి బాబ్జీ, కోసూరు అప్పారావు, కన్నంరెడ్డి వరహాలబాబు, పైల శివకుమార్, ఎంపీటీసీ పెట్ల రాంబాబు, పార్టీ నాయకులు ఎస్.రామునాయుడు, బాబులు, షేక్ ఖుదాబాషా, శెట్టి బాబ్జీ, కొరుప్రోలు రమణ, గోవిందు, టి.నారాయణరావు, కొమారు రమణ, చిటికెల బాబులు, అల్లు కిషోర్, కొల్లు గోపాలకృష్ణ, చామంతుల శ్రీనివాసరావు, నిమ్మల కృష్ణారావు, నాగేష్, దొడ్డి రమేష్ పాల్గొన్నారు. కె.వెంకటాపురంలో ఎంపీటీసీ కాళ్ల రత్నం, వైస్ సర్పంచ్ గొల్లు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పైల నాని, సత్యనారాయణ, శ్రీరామమూర్తి.. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



బంగారమ్మపాలెంలో అల్పాహారం పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, తదితరులు

ఎస్.రాయవరం: మత్స్యకార గ్రామం బంగారమ్మపాలెంలోని వైఎస్సార్ విగ్రహానికి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. పలువురికి అల్పాహారంగా పులిహోరా పంపిణీ చేశారు. గుడివాడ జంక్షన్, ఎస్.రాయవరంలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు అంజలి ఘటించారు. కొరుప్రోలు, గుర్రాజుపేట, పెట్టుగోళ్లపల్లి, అడ్డురోడ్డు, గోకులపాడు, వమ్మవరం, భీమవరం, ధర్మవరం, లింగరాజుపాలెం, వెంకటాపురం, ఉప్పరాపల్లి, వాకపాడు, సర్వసిద్ధి, సైతారుపేట, పేటసూదిపురం, జేవీపాలెం, రేవుపోలవరం గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు ఆయా గ్రామాల నేతలు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, జెడ్పీటీసీ కాకర దేవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధువర్మ, జిల్లా కమిటీ మెంబర్ కొణతాల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కర్రి సత్యనారాయణ, దూళి శ్రీనుబాబు, శానాపతి శ్రీరాములు, మల్లే లోవరాజు, మైలపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు శానాపతి రాము, నాయకులు చేకూరి శ్రీరామచంద్రరాజు, చోడిపల్లి కోదండ, మైలపల్లి రాజారావు, నాగంబోయిన శ్రీనివాసరావు, సమ్మెంగి రమణ, వెదుళ్ల బంగారి, పోచిన నరేష్, నల్లపరాజు వెంకటరాజు, లక్కోజు ఆదిమూర్తి, అల్లాడ నాగరాజు, వియ్యపు వరహాలురావు, చొప్పా రాజు, వెలగా శ్రీనివాసరావు, గట్టెం పర్వతాలు పాల్గొన్నారు.

పేదల హృదయాల్లో రాజన్నకు సుస్థిర స్థానం



యలమంచిలిలో పేదలకు చీరలు పంచుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మునగపాక: మహానేత రాజన్న పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ కొనియాడారు. మునగపాక మండల వ్యాప్తంగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లోని రాజన్న విగ్రహాలకు పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాడ్రాపల్లిలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు ఆధ్వర్యంలో పేదలకు బియ్యం పంపిణీ చేశారు. మునగపాక నందీశ్వర కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బొడ్డేడ ప్రసాద్ కేక్ కట్ చేశారు. రాజన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పిల్లి అప్పారావు, సర్పంచ్‌లు దిమ్మల అప్పారావు, భీశెట్టి గంగప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, పార్టీ నేతలు దాసరి అప్పారావు, నరాలశెట్టి సూర్యనారాయణ, షేక్ ఇస్మాయిల్, దొడ్డి బాలాజీ, మద్దాల వీరునాయుడు, కాండ్రేగుల జగన్, ఆడారి కాశీబాబు, శీరా రమణమ్మ, ద్వారం జానకీరామ్, సూరిశెట్టి రాము, టెక్కలి కొండలరావు, గుంట్ల అప్పారావు, చిరంజీవి, కుంది సూర్యనాయణ, మళ్ల కృష్ణ, తాతారావు, శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



దుప్పితూరు సచివాలయం కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

యలమంచిలి రూరల్: యలమంచిలి పట్టణం, మండల వ్యాప్తంగా మంగళవారం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహానేత జయంత్యుత్సవం సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. జోహార్ వైఎస్సార్.. అమర్ రహే.. వైఎస్సార్ నినాదాలు మిన్నంటాయి. యలమంచిలి వైఎస్సార్ కూడలి వద్ద మహానేత విగ్రహానికి యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్యదొర, పలువురు సీనియర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి శ్రేణులు, పేదలకు పంచి పెట్టారు. అనంతరం 100 మంది పేదలకు చీరలు పంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాంబిల్లి మండల అధ్యక్షుడు శ్రీనుబాబు, యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, దూది నర్సింహమూర్తి, కొల్లి త్రినాథ్, పిల్లా త్రినాథరావు, దాసరి కుమార్, కోడిగుడ్డు రమణ, కొఠారు కొండబాబు, నెట్టెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో వైఎస్సార్ విగ్రహం వద్ద దళిత నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గొంపాని అప్పారావు, గొంపాని శివ, ఈరిగిల చంటి, పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు. ఏటికొప్పాకలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ సీనియర్లు సేనాపతి రాము, యూటీఆర్, రమణ తదితరులు పాల్గొన్నారు.



మునగపాకలో రాజన్న విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న బొడ్డేడ ప్రసాద్, తదితరులు

అచ్యుతాపురం రూరల్ : మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సెజ్ పునరావాస కాలనీ, దుప్పితూరు సచివాలయం కూడలిలోని వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పారీ మండల అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్రావు, పార్టీ నాయకులు వియ్యపు కృష్ణ, ఎంపీపీ కోన సంధ్యబుజ్జి, జెడ్పీటీసీ లాలం రాము, కో–జెడ్పీటీసీ నర్మాల కుమార్, మారిశెట్టి సూర్యనారాయణ, సియ్యాద్రి బుజ్జి, లాలం శ్రీను, వాసుపల్లి శ్రీను, కూండ్రపు విమలానాయుడు, కోట్ని శివ, శెట్టి నాగేశ్వర్రావు, గంగూలి శ్రీను, తోట వెంకటేష్, గాడి గణేష్, ఉస్తాలు, రవీంద్ర రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పశు వైద్యశాల పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..

యలమంచిలి రూరల్: శిథిలమైన యలమంచిలి ఏరియా పశువైద్యశాల భవనం దుస్థితి గురించి 'శిథిల భవనం..పశు వైద్యం గగనం'శీర్షికన మంగళవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ రామ్మోహన్‌రావు స్పందించారు. 4 మండలాలకు రిఫరల్ ఆస్పత్రి అయిన ఈ వైద్యశాల భవనం 64 ఏళ్ల క్రితం నిర్మించినది కావడంతో పైకప్పు పెచ్చులూడి,గోడలు పగుళ్లిచ్చాయి. చిన్న వర్షానికే గదుల్లోకి నీరు కారుతోంది. ఈ పరిస్థితిపై సాక్షిలో ప్రచురితమైన కథనం జిల్లా అధికారి రామ్మోహన్‌రావు దృష్టికి వెళ్లడంతో ఆయన యలమంచిలి వచ్చి స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలను పరిశీలించారు. ఆస్పత్రి ఏడీ చల్లా ఎంఎం గంగాధర్ ఆయనకు ఆస్పత్రి భవనం శిథిలం కావడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలిపారు. భవనం మరమ్మతు పనుల కోసం రూ.11.25 లక్షలకు రూపొందించిన ప్రతిపాదనల మేరకు ఆర్ఐడీఎఫ్ నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోనున్నట్టు రామ్మోహన్‌రావు తెలిపారు.



పశువైద్యశాల భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి రామ్మోహన్‌రావు

పాయకరావుపేట మార్కెట్ కమిటీ నియామకం

నక్కపల్లి: పాయకరావుపేట నియోజకవర్గ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎక్స్ అఫిషియో ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం.. మార్కెట్ కమిటీకి గౌరవ చైర్మన్‌గా స్థానిక ఎమ్మెల్యే, హోంమంత్రి అనిత, చైర్మన్‌గా దేవర సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా కంకిపాటి వెంకటేశ్వరరావు, సభ్యులుగా బొట్లా లక్ష్మి, గంజి అచ్చుతవీరవెంకటశ్రీను, కాండ్రేగుల ధనలక్ష్మి, కర్రి బాబూరావు, నంబూరి సూర్యలక్ష్మి, పిర్ల కల్యాణి, ప్రసాదుల గణేష్, పురం పాప, తుమ్మి నూకరత్నం, ఏడిద సత్యనారాయణ, దమ్ము అప్పారావు, శానాపతి సూర్యారావు, తన్నీరు గంగాలక్ష్మి, పర్సన్ ఇన్‌చార్జ్ పీఏసీఎస్(పెనుగొల్లు), అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పాయకరావుపేట, సర్పంచ్ పీఎల్ పురం(పడాల దివాణం), జిల్లా అగ్రి ట్రేడింగ్ అండ్ మార్కెటింగ్ అధికారి(అనకాపల్లి)ను నియమిస్తూ తాజాగా ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. గతంలో కేవలం చైర్మన్, సభ్యులతో కూడిన జీవో విడుదల చేయగా.. తాజాగా సవరించిన జీవోలో స్థానిక ఎమ్మెల్యేను గౌరవ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

గూడుపమ్మ తల్లికి వెండి వస్తువుల బహూకరణ

నక్కపల్లి: రేబాక గూడుపమ్మ తల్లికి కాకినాడ జిల్లా నాగులాపల్లికి చెందిన అనిశెట్టి సుబ్బిరెడ్డి సునీత కుమారి దంపతులు రూ.లక్ష విలువైన వెండి ఆభరణాలను కానుకగా అందజేశారు. వెండి త్రిశూలం, కుంకుమ భరిణె తయారు చేయించి మంగళవారం అమ్మవారి సన్నిధిలో బహూకరించారు.



ధర్మకర్త శ్రీహరి రాజుకు వస్తువులు అందజేస్తున్న దాతలు

రైతులకు పండ్ల మొక్కల పంపిణీ



లింగాపురంలో మొక్కల పంపిణీలో పాల్గొన్న రైతులు, ఉపాధి సిబ్బంది

కోటవురట్ల: రైతులు పండ్ల మొక్కల పెంపకంతో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ ఆకాంక్షించారు. లింగాపురంలో ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు మంగళవారం పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీవో నాగరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం ఈ ఏడాది 125 ఎకరాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 89 మంది రైతులను గుర్తించినట్టు తెలిపారు. మొదటి విడతలో 38 మంది రైతులకు 40 ఎకరాలలో నాటేందుకు మొక్కలను అందించినట్టు తెలిపారు. జీడిమామిడి, కొబ్బరి, నిమ్మ, అయిల్‌పామ్, జామ, సపోటా, డ్రాగన్ ఫ్రూట్, అవకాడ వంటి పండ్ల జాతి మొక్కలను రైతులకు అందించామని తెలిపారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పాయకరావుపేట: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశం కోసం(రెండో విడత) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ తెలిపారు. అభ్యర్థులు అన్ని ధ్రువపత్రాలతో ప్రభుత్వ ఐటీఐకు వచ్చి రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఐటీఐ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్‌కు గడువు ఈ నెల 15వ తేదీ కాగా.. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఈనెల 17వ తేదీ అఖరి అని తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని, లేకుంటే వారి పేర్లు మెరిట్ లిస్టులో కనిపించవని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎస్ఎస్‌సీ, కుల ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్టు ఫొటో, ఈమెయిల్ ఐడీ, ఆధార్ లింక్ ఫోన్ నెంబర్, ఆధార్ కార్డుతో సంప్రదించాలన్నారు. కౌన్సెలింగ్ కోసం ఈ నెల 21న ఐటీఐ కళాశాలలో హాజరు కావాలన్నారు.

మోడల్ స్కూల్ అభివృద్ధికి చర్యలు

మునగపాక: మండలంలోని పాటిపల్లి మోడల్ స్కూల్ అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ హామీ ఇచ్చారు. మోడల్ స్కూల్ చైర్మన్ జోగినాయుడు, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి తదితరులు మంగళవారం ఎమ్మెల్యే విజయకుమార్‌ను కలిసి ఈ నెల 10న జరగనున్న పేరెంట్స్ మీటింగ్‌కు హాజరుకావాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆయన తల్లిదండ్రులు, పిల్లలతో జరిగే సమావేశా న్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమాశంకర్, హీరాలాల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక ఆవరణలో చెత్త వేయొద్దు

మునగపాక: జనావాసాల నడుమ చెత్త వేయొద్దంటూ నాగులాపల్లి జగ్జీవన్‌రామ్ కాలనీ వాసులు మంగళవారం ఆందోళనకు దిగారు. పంచాయతీకి సంబంధించిన చెత్తను కాలనీని ఆనుకొని ఉన్న శ్మశాన ప్రాంతంలో వేయడంతో తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామంటూ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సమస్యను జిల్లా కలెక్టర్‌తో పాటు డీపీవోకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డొక్కా శివకుమార్,నాగేశ్వరరావు, రత్నం, కుమారి, పుష్ప భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.